
GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 06 -9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




# శోభాయాత్రలో పోలీసుల లాఠీచార్జి

**యువకులను చెదరగొట్టిన పోలీసులు**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వినాయక ప్రతిమ నిమజ్జనానికి తరలిస్తున్న క్రమంలో రెండు గ్రూపులకు చెందిన యువకులు గొడవకు దిగారు. సమాచారం అందుకున్న సూరారం పోలీసులు సదరు యువకులను అక్కడినుండి చెదరగొట్టారు. ఈ ఘటనలో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. అయితే తామెరిపైనా లాఠీచార్జీ చేయలేదని, ఇరువర్గాల మధ్య గొడవ జరిగితే బెదిరించి పంపించివేశామని సీఐ పేర్కొన్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించిన స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాశ్‌నగర్ డివిజన్ పరిధి, సూరారం కాలనీ, సాయిబాబానగర్, వీరస్వామిబస్తీలో ఓ వినాయక విగ్రహాన్ని గురువారం రాత్రి నిమజ్జనానికి తరలించారు. ఈ క్రమంలో శోభాయాత్రలో బ్యాండుమేళం, నృత్యం చేసే విషయంలో స్థానికంగా ఉండే రెండు గ్రూపులకు చెందిన యువకులు గొడవకు దిగారు. వివాదం ముదురుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చెరుకుని ఇరువర్గాలకు చెందిన యువకులను అక్కడినుండి చెదరగొట్టారు. ఈ ఘటనలో అస్లాం, సంతోష్ అనే ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. పోలీసులు లాఠీచార్జి చేశారని స్థానికులు పేర్కొంటుండగా, శాంతిభదత్రలను కాపాడే క్రమంలో గొడవపెద్దది కావోద్దనే ఉద్దేశ్యంతో రెండు గ్యాంగులకు చెందిన యువకులను అక్కడి నుండి చెదరగొట్టినట్లు పోలీసులు చెబుతున్నారు.



# నేడే మహా గణనాథుడి నిమజ్జనం !

## గణనాథుడికి ఘనమైన వీడ్కోలుకు గ్రేటర్ సిద్ధం

- శోభాయాత్ర సజావుగా సాగేలా సర్కారు చర్యలు
- మధ్యాహ్నం 1.30 గంటల్లోపే ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం
- ట్రై కమిషనరేట్ పరిధిలో 30వేల సిబ్బంది 15వేల మంది బల్దియా సిబ్బంది భాగస్వామ్యం
- 259 క్రేన్లు, వివిధ చోట్ల కృత్రిమ కొలనుల ఏర్పాటు
- ట్రాఫిక్ బందోబస్తులో 3200 మంది సిబ్బంది

# ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఇదేనా?

**మేయర్‌ను నిలదీసిన భక్తులు**

ట్యాంక్‌బండ్ వద్ద జరుగుతున్న గణేశ్ నిమజ్జన కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలన సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి భక్తుల నుంచి చేదు అనుభవం ఎదురైంది. నిమజ్జనం సందర్భంగా పోలీసుల తీరును మేయర్ వద్ద ఎండగట్టారు. పోలీసులు సహకరించకుండా వాహనాల అద్దాలు పగలగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రెండ్లీ పోలీస్ అంటే ఇదేనా? అని భక్తులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా మేయర్ స్పందిస్తూ వెంటనే అధికారులతో మాట్లాడతానని భక్తులకు హామీ ఇచ్చారు.



# నేడే మహా గణనాథుడి నిమజ్జనం !

దేశంలోనే ఎంతో ప్రతిష్ఠాత్మకంగా సాగే హైదరాబాద్ గణనాథుల నిమజ్జన యాత్రకు వేలాదిగా భక్తులు తరలివచ్చి శోభయాత్రను వీక్షించనున్న నేపథ్యంలో ఆయా ప్రభుత్వ శాఖలు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఖైరతాబాద్ భారీ గణనాథుడు ఉదయం 6.30 గంటలకు బయలు దేరి మధ్యాహ్నం 1.30 గంటలోపే పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వినాయక ప్రతిమల నిమజ్జనానికి హుస్సేన్‌సాగర్ చుట్టూ 11 పెద్ద క్రేన్లతో పాటు 40 చిన్న క్రేన్లు ఏర్పాటు చేశారు. గ్రేటర్ అంతటా 134 స్థిర క్రేన్, 259 మొబైల్ క్రేన్లు కృత్రిమ కొలనుల వద్ద ఏర్పాటు చేశారు. %నిమజ్జన ఘట్టంలో ట్రై కమిషనరేట్ పరిధిలో 30 వేల మంది, బల్దియాలో 15వేల మంది సిబ్బంది భాగస్వామ్యం కానున్నారు. శోభాయాత్రను సజావుగా సాగేలా ఆయా శాఖలు కలిపి మొత్తం రూ.30 కోట్లను ఖర్చు చేశారు. శోభాయాత్ర నిర్వహించే మార్గాల్లో 56,187 తాత్కాలిక లైట్లను ఏర్పాటు చేశారు. 303 కిలోమీటర్ల మేరలో రహదారులు మరమ్మతులు జరిపారు. హుస్సేన్‌సాగర్, సరూర్‌నగర్‌తో పాటు 33 చెరువుల వద్ద 200 గజ ఈతగాళ్లు , తొమ్మిది బోట్లతో దాదాపు 400 మంది డీఆర్‌ఎఫ్ బృందాలు, పీవోపీ విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యేకంగా 72 బేబీ పాండ్స్‌ను ఏర్పాటు చేసి నిమజ్జనం జరుపుతున్నారు. నగరం నలుమూలల నుంచి తరలివచ్చే భక్తులకు మొబైల్ టాయిలెట్లు, స్టాటిక్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా వెలువడిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నారు. 125 జేసీబీలు, 102 మినీ టిప్పర్లను సమకూర్చి ఇప్పటి వరకు 10,500ల మెట్రిక్ టన్నుల వ్యర్థాలను సేకరించి జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు తరలించారు. కాగా, శుక్రవారం హుస్సేన్‌సాగర్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వీ కర్ణన్, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో కలిసి మంత్రి పరిశీలించారు.గ్రేటర్ ఇప్పటి వరకూ గ్రేటర్ పరిధిలో 1.50 లక్షల విగ్రహాలు విజయవంతంగా నిమజ్జనం అయినట్లు మంత్రి చెప్పారు. అలాగే ఖైరతాబాద్, బాలాపూర్ శోభాయాత్రలు సాఫీగా సాగేందుకు ఊరేగింపు మార్గం రోడ్ల మరమ్మతులు ఇప్పటికే పూర్తి చేశామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు మంత్రి వెల్లడించారు. శుక్రవారం ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నిమజ్జనానికి పదివేలకు పైగా టస్కర్ వాహనాలు వచ్చే అవకాశం ఉందని, సుమారుగా పది లక్షల మంది భక్తులు నిమజ్జనంలో పాల్గొంటారని తెలిపారు. గణేశ్ నిమజ్జనానికి 3200 మంది ట్రాఫిక్ సిబ్బంది రెండు షిఫ్టుల్లో బందోబస్తు డ్యూటీ చేస్తారని జోయల్ డేవిస్ తెలిపారు. 6వ తేదీ ఉదయం ఆరుగంటల నుంచి 7వ తేదీ సాయంత్రం పదిగంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని, హుస్సేన్‌సాగర్ చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని, విగ్రహాలు లేని వాహనాలకు అనుమతి లేదని ఆయన చెప్పారు. నిమజ్జనం కోసం వాహనాలు కదిలే తీరును రెండు డ్రోన్లు, 14 ప్రాంతాల్లో 40 హైరెజ్డ్ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కంట్రోలింగ్‌కు క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన సూచనలు అందిస్తామని ఆయన తెలిపారు. విగ్రహాలు వచ్చే రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ తెలిపారు. బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్‌బండ్ మీదుగా నెక్లస్‌రోడ్ వైపు వెళ్తుందన్నారు. సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యాట్నీ, ప్యారడైజ్, రాణిగంజ్, కర్మలామైదాన్ నుంచి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంటాయని, టోలిచౌకి, మెహదీపట్నం నుంచి వచ్చేవి ఖైరతాబాద్ మీదుగా నెక్లస్‌రోడ్‌కు చేరుకుంటాయని తెలిపారు. ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాలకు రాకపోకలను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు  మళ్లింపులు ఉంటాయని చెప్పారు.






# రూ.1.50 లక్షల విలువైన డిఫెన్స్ మద్యం పట్టివేత

నిబంధనలకు విరుద్ధంగా డిఫెన్స్ మద్యం విక్రయాలకు పాల్పడుతున్న ఒక వ్యక్తిని మల్కాజిగిరి ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ.1.50లక్షల విలువ చేసే 50డిఫెన్స్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. మలాజిగిరి ఎక్సైజ్ ఏఈఎస్ ముకుంద రెడ్డి కథనం ప్రకారం.. కుషాయిగూడ ప్రాంతానికి చెందిన వీరస్వాములు (47) సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో గత కొంత కాలంగా డిఫెన్స్ మద్యాన్ని మార్కెట్‌లో అక్రమంగా విక్రయిస్తున్నాడు. డిఫెన్స్ క్యాంటీన్లో మద్యం తీసుకునే వారితో పరిచయం ఏర్పరచుకొని, వారి వద్ద మద్యం బాటిళ్లను తకువ ధరలకు కొనుగోలు చేసి, మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ సమాచారం అందుకున్న మలాజిగిరి ఎక్సైజ్ ఏఈ ఎస్.ముకుంద రెడ్డి, సీఐ చంద్రశేఖర్, కుమారస్వామి, ఎస్ఐ సంధ్యారాణి బృందం ఈసీఐఎల్ రోడ్‌లోని వీరస్వామి ఇంటిపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.1.50లక్షల విలువ చేసే 50 డిఫెన్స్ మద్యం బాటిళ్లతో పాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును మల్కాజిగిరి ఆబ్కారీ పోలీసులకు అప్పగించారు.

నాంపల్లిలో అఫ్జల్‌నగర్ ప్రాంతానికి చెందిన సచిన్ ఉపాధ్యాయ గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నాడు. ఈ సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు సచిన్ నివాసంపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో నిందితుడి ఇంట్లో అర కిలో గంజాయి లభించింది. దీంతో సచిన్ ఉపాధ్యాయను అరెస్ట్ చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును నాంపల్లి ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. ఉప్పల్ ప్రాంతంలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న భాగ్యవద్ అనే వ్యక్తిని రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 510 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును ఉప్పల్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. ఎంజీబీఎస్ నుంచి ఆమన్‌గల్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో రవాణా చేస్తున్న నల్లబెల్లం, గుడంబా తయారీకి సంబంధించిన ఆలంను ఎస్‌టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌టీఎఫ్ ఎస్ఐ బాలరాజ్ కథనం ప్రకారం%ॐ%ఆమన్‌గల్ ప్రాంతానికి చెందిన ఎల్లమ్మ శుక్రవారం హైదరాబాద్ నుంచి అమన్‌గల్ ప్రాంతానికి వెళ్లే ఆర్టీసీ బస్సులో 150కిలోల నల్లబెల్లం, 20కిలోల ఆలంను రవాణా చేస్తోంది. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు బస్సులో రావాణా చేస్తున్న బెల్లం, ఆలంను స్వాధీనం చేసుకుని, నిందితురాలిని అరెస్టు చేశారు.

# భారీ ఎన్ కౌంటర్..మావోయిస్టులకు ఎదురుదెబ్బ..

**నలుగురు మావోయిస్టులు మృతి**

**క్రైమ్ మిర్రర్, ఛత్తిస్ ఘడ్:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయి మృతి చెందారు. కాగా, ఈ ఘటన ఇవాళ (శుక్రవారం) ఉదయం దంతెవాడ- బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. దంతెవాడ- బీజాపూర్ సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలపై పోలీసులకు సమాచారం అందడంతో ప్రత్యేక దళాలు కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో ఇరువైపులా కాల్పులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయి మరణించారు. సంఘటనా స్థలంలో ఆయుధాలు, బుల్లెట్లు, పేలుడు



పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు భద్రతా దళాలు. ఈ ఎన్‌కౌంటర్ తర్వాత అక్కడ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కాగా, మృతిచెందిన మావోయిస్టుల గుర్తింపు పనులు కొనసాగుతున్నాయి.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ సయ్యద్ ఇక్బాల్ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ సెప్టెంబర్ 5 న్యూస్:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంత్రి గారి ముఖ్య అనుచరుడుపెద్దపల్లి జిల్లా సెక్రెటరీ సయ్యద్ ఇక్బాల్ గారి జన్మదిన వేడుకలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు అనంతరం ప్రభుత్వఆసుపత్రిలో ఉన్నటువంటి రోగులను కలసి వారికి పాలుపండ్లుమరియు బ్రెడ్ కేకులు అందించారు అనంతరం ఇక్బాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన కుటుంబం అంటూ అందులో ఉన్న కార్యకర్తలు సహోదరులు మంతిని నియోజకవర్గంలో శ్రీ పాద కుటుంబం ఇనలేని సేవలు చేశారంటూ మంతిని నియోజకవర్గ ప్రజలు ఎల్లవేళ ఆ కుటుంబానికి అండగా నిలుస్తారు వారి సేవలు మంతిని అభివృద్ధికి తోడ్పడుతుందని ఈ కార్యక్రమంలో సయ్యద్ ఇక్బాల్ కొనియాడారు అనంతరంఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ అన్వర్, %ఖుఎం% చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, మాజీ ఎంపీపీ



మల్యాల రామచంద్ర గౌడ్, మాజీ ఎంపీపీ కొలేటి మారుతి,రంగు సత్యనారాయణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ రఫీక్, కిషన్ రెడ్డి, ముస్తాక్, కిష్టమూర్తి, బొల్లపల్లి తిరుపతి,ఇనగంటి మురళి, మహేష్ గౌడ్,ప్రభాకర్ రావు, కుక్క రవి,లక్ష్మిరాజాం, నర్సయ్య గౌడ్, నర్సయ్య, గోడిసేలా స్వామి,మహమ్మద్ ముజహిద్,సత్యం తదితరులు జన్మదిన వేడుకలు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు.

**మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య**

**పరిగి క్రైమ్ మిర్రర్:** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందుతాయని దోమ మండలం రాకొండ మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, అన్నారు. రాకొండ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గులు వేసి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు మజ్జిగ వెంకటయ్య, చాపల శ్రీనివాస్, కొత్త చంద్రయ్య, బండి వెంకటయ్య, ఖాజామియా , మజ్జిగ రాములు,కావాలి రామచంద్రయ్య, , కావలి లక్ష్మయ్య, చాపల నవీన్,మజ్జిగ మహేష్, కొత్త అంజయ్య, వడ్ల రవీందర్, మజ్జిగబంధ్యయ్య,విజయ్ సింగ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ముత్యాల రాఘవ(18) అనే యువకుడు మూడు రోజుల క్రితం విపరీతమైన కడుపు నొప్పితో బాధపడుతూ అనారోగ్యానికి గురైయ్యాడు. స్థానికంగా చికిత్స పొందగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో రాఘవ ను పరామర్శించారు. రాఘవ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వైద్య ఖర్చుల నిమిత్తం రాఘవ కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు ఎల్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని, ప్రజలకు అన్నివేళలా అందుబాటులో, ఆసరాగా ఉంటామని చెప్పారు. పదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల కోసం పని చేస్తామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబం ధైర్యంగా ఉండాలని కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రాఘవను పరామర్శించిన వారిలో ప్రభు, ప్రశాంత్ తదితరులున్నారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఉపాధ్యాయులు దామరకుంట శ్రీకాంత్ కు సత్కారం**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ఏటా నేషనల్ టీచర్స్ డే జరుపుకుంటారు. దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళు లర్పించి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు ఇదే క్రమంలో మహాదేవపూర్ మండలం బెగులూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# 13న జాతీయ లోక్ అదాలత్

**పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్. రమేష్ బాబు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి బ్యూరో:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జయశంకర్ భూపాలపల్లి ఆధ్వర్యంలో ఈనెల 13 వ తేదీన శనివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు తెలిపారు. గురువారం న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్, వివాహ, కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ అక్సిడెంట్ కేసులు, చెక్ బౌన్స్ కేసులను రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కోర్టులలో పెండింగ్లో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించుటకు న్యాయవాదులు కృషికి చేయాలనీ వారు సూచించారు. ఈ సందర్భంగా జాతీయ లోక్ అదాలత్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి, అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, పోక్సో కోర్టు స్పెషల్ పి.పి. ఎన్. విష్ణువర్ధన్ రావు, సీనియర్ న్యాయవాదులు పి. ఆనంద రావు, సంగేమ్ రవీందర్, ఎం.రాజ్ కుమార్, జి. ప్రియాంక, ఎం. రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గురుపూజోత్సవ దినోత్సవం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో ఉరుమడ్ల ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు రవి శంకర్ చిత్రపటానికి పూలమాల వేసి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం యోగా గురువుగా ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ పల్లపు బుద్ధుడు నీ విద్యార్థులు సన్మానించడం జరిగింది బుద్ధుడు మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా గురువులను పూజించుకునే రోజు చాలా గొప్పది గా గురువులను పూజించడం వల్ల మనం ఎంతో ఉన్నత స్థితికి చేరుకోగలమని, శాంతి మరియు విద్యా మరియు మానవతా సేవలు ఎన్నో రవిశంకర్ గురూజీ చేశారు అని అన్నారు ఈ కార్యక్రమంలోబోయ స్వామి, ప్రసాద్, కోనేటి యాదగిరి బొడ్డు శ్రీను, ఎలిమినేటి హరి ప్రసాద్ రెడ్డి, పాకాల దినేష్, మెడబోయిన శీను, పల్లపు శివ, స్వామి ,పల్లపు భరత్,నరేష్ ,మల్లేష్ ,సైదులు ,స్వామి ,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## భద్రమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన

### చెరుపల్లి సీతారాములు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణానికి చెందిన ప్రముఖ ఔషధ వ్యాపారి చిలుకూరి ప్రసాద్ సతీమణి భద్రమ్మ అనారోగ్యం కారణంగా (70)మృతి చెందడంపట్ల సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.చిట్యాల లో శుక్రవారం నాడు ఆయన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలతో కలిసి భద్రమ్మ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె భర్త ప్రసాద్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి, ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ ఔషధ వ్యాపారి కాగా, భార్య భద్రమ్మ చిట్యాల చేనేత సహకార సంఘం లో ఐదు సంవత్సరాల పాటు డైరెక్టర్ గా పని చేశారని గుర్తు చేశారు.ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారని తెలిపారు. వీరితో పాటు ఆమె అంత్యక్రియల్లో సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య,చెరుపల్లి రామచంద్రం,గుడిసె లక్ష్మి నారాయణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు కుకుడాల గోవర్ధన్, గంజి వెంకటేశం, గుండెబోయిన సైదులు, జంపాల వెంకన్న,చెరుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా బొడ్డు మధు ఎన్నిక

- మూడు తరాలుగా కమ్యూనిస్టు కుటుంబ నేపథ్యం
- విద్యార్థి యువజన సంఘాల్లో గ్రామస్థాయి మండల డివిజన్ జిల్లా నాయకుడి గా అంచెలంచెలుగా ఎదిగిన మధు
- అనాసాగరం గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ గా ప్రజా సమస్యల పై పోరాటం

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామం నుండి జిల్లా యువజన ( డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా)నాయకుడిగా ఎదిగిన మధు చిన్నతనం నుండి కమ్యూనిస్టు పార్టీ కుటుంబ నేపథ్యం కావడం గ్రామంలో కమ్యూనిస్టు ప్రభావం ఎక్కువగా ఉండటం కుటుంబం మూడు తరాల నుండి కమ్యూనిస్టుగా ఉండటం వలన కమ్యూనిస్టు భావాలవైపు ఆకర్షితులై విద్యార్థి ఉద్యమం 2008 లో గవర్నమెంట్ హైస్కూల్ నేలకొండపల్లి ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యుడిగా ఉద్యమ ప్రస్థానం మొదలైంది.అనాసాగరం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నేటి జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరావు ఆశీస్సులతో సహకారంతో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకుడిగా డివిజన్ నాయకుడిగా పనిచేశాడు. డిగ్రీ పూర్తి కావడం తర్వాత 2017 జిల్లా కమిటీ సభ్యుడిగా డివైఎఫ్ఐ లో పనిచేశారు. గ్రామంలోని యువకుల సమస్యలపై పోరాటం చేస్తూ డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి డివైఎఫ్ఐ నేలకొండపల్లి మండల కార్యదర్శిగా జిల్లా కమిటీ సభ్యుడిగా 2020 డిసెంబర్ 20 న




ముదిగొండలో లో జరిగిన 20 వ జిల్లా మహాసభల్లో జిల్లా సహాయ కార్యదర్శిగా 2023 నుండి జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతను నిర్వహించాడు. 2025 డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన యువ చైతన్య సైకిల్ యాత్రలో 12 రోజులు పాటు జిల్లా మొత్తం పాల్గొన్నారు. గ్రామంలో వార్డు మెంబర్ గా పనిచేసి గ్రామ సమస్యల మీద అనేక సందర్భాల్లో పోరాటాలు నిర్వహించి విజయాల సాధించాడు. ముఖ్యంగా చేపల చెరువు సమస్య పైన ఊర్లో ఉన్న వారికే పాట ద్వారా దక్కాలని దశలవారీగా పోరాటం చేసి విజయం సాధించే దాంట్లో కీలకపాత్ర పోషించాడు.2025 ఆగస్టు 31న జరిగిన జిల్లా మహాసభ లో నూతన జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యువజన ఉద్యమానికి బొడ్డు మధు జిల్లా కార్యదర్శి ఎన్నిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మధు మాట్లాడుతూ నాపై నమ్మకం నుంచి జిల్లా బాధ్యతలు అప్పగించిన జిల్లా నాయకత్వానికి నేలకొండపల్లి పార్టీ కమిటీ కి తన ఉద్యమంలో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# కాలానికనుగుణంగా ఉపాధ్యాయులు మారాలి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మారుతున్న విద్యావ్యవస్థకు అనుగుణంగా ఉపాధ్యాయ లోకం మారుతూ విద్యార్థి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు సాధన మధుసూదన్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో శుక్రవారం ట్రస్మ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదా నాయక్ తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యారంగంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయని నూతన టెక్నాలజీలతో విద్యాబోధన కొనసాగుతుందన్నారు. వాటిని అనుసరిస్తూ విద్యాభ్యాసం చేసేలా ఉపాధ్యాయులు పరిణతి చెందాలని సూచించారు. కార్పోరేట్ వ్యవస్థ గ్రామ మండల స్థాయికి అతివేగంగా పాకుతుందని బడ్జెట్ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. కాలానికి అనుగుణంగా పాఠశాలలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగాలని ఆయన ఆకాక్షించారు. సైదా నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ వృత్తి పట్ల అలసత్వం వహిస్తే సమాజంలో సంఘ విద్రోహ శక్తులు పెరిగిపోవడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఉపాధ్యాయుల పైన భావితరాల వికాసం, తద్వారా దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల శాఖ అధ్యక్షులు ఎం డి జమీరోద్దీన్ అధ్యక్షత వహించగా సంఘం జాతీయ సలహాదారులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లె వినయ్ కుమార్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు ముక్కామల రామ్మోహన్, నాయకులు సుందర్ రాజ్, గట్టు అలెగ్జాండర్ రెడ్డి, వ్యవహర్తలు కే శ్రీధర్, శంకర్, పెద్ది నరేందర్, ప్రకాష్, పంతంగి నరసింహ, నమ్ముల ఆనంద్ కుమార్, బొడిగ విజయ్ కుమార్, బొడిగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను శాలువాలు జ్ఞాపకలతో సన్మానించారు.





# విశ్వ వైభోగ ఆకర్షితుడు బాలాపూర్ గణేశుడు

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన బాలాపూర్ గణపతి మహోత్సవాలను కల్వకుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గుర్క జైపాల్ యాదవ్ గురువారం రాత్రి కడ్తాల్ మండల మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహా రెడ్డితో కలిసి సందర్శించారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ ఘన స్వాగతం పలికారు. ఈ మేరకు జైపాల్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నరసింహా రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి వినాయక చవితి ఉత్సవాల్లో గణపతిని దర్శించుకోవడం ఎంతో పుణ్య ఫలదాయకమని, రాష్ట్రానికి శాంతి, సమృద్ధి చేకూరాలని ఆ గణపతిని ప్రార్థించినట్లు తెలిపారు. బాలాపూర్ గణపతికి, బాలాపూర్ లడ్డుకు ప్రపంచవ్యాప్తంగా విశేషమైన ప్రాముఖ్యత ఉందని అన్నారు. ఈ సంవత్సరం ఏర్పాటు చేసిన బాలాపూర్ గణేష్ స్వర్ణగిరి నమూనా మండపము ఎంతో అద్భుతంగా ఏర్పాటు చేశారని నిర్వాహకులను అభినందించారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి సభ్యులు లక్ష్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీరామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి జైపాల్ యాదవ్ ను మరియు లక్ష్మీ నర్సింహ్మ రెడ్డిలను శాలువాలతో సత్కరించి బాలాపూర్ లడ్డు ప్రసాదములు అందజేశారు.

## ఘనంగా వినాయక స్వామి నిమజ్జనం

**పరిగి (క్రైమ్ మిర్రర్):** పరిగి నియోజకవర్గం దోమ మండల కేంద్రంలో తొమ్మిది రోజుల గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా గణపతి నిమర్జనం ఘనంగా నిర్వహించారు.. అనంతరం అర్చకులు జోషి గణేష్ పూజ భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు. పూజా కార్యక్రమంలో కావలి శ్రీనివాస్ వినాయక స్వామి విగ్రహ ప్రదాత పూలమాల ధరించారు ఈ కార్యక్రమంలో అర్చకులు జోషి గణేష్, శివ కుమార్ రెడ్డి, శ్రీశైలం, శ్రీకాంత్, నవీన్, నరేష్, శ్రీకర్, ప్రశాంత్, భక్తుల తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీతోనే రజకుల అభివృద్ధి ? సర్దార్ గోపి రజక

సీఎం ఇందిరమ్మ కలలను సాకారం చేయాలన్న సాయి

**మెదక్, సెప్టెంబర్ 05(క్రైమ్ మిర్రర్):** రజక కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఎస్సీ జాబితాలో చేర్చితేనే సాధ్యపడుతుందన్న సర్దార్ గోపి రజక. మెదక్ జిల్లా టేక్మల్ మండల కేంద్రంలో రజక భవనంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మండల అధ్యక్షులు కర్రొల్ల రమేష్ , జిల్లా అధ్యక్షులు ఎర్రొల్ల కుమార్ , జిల్లా యూత్ అధ్యక్షులు సిహెచ్ ఉపేందర్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ 56/1984 ఆర్డినెన్సును దేశవ్యాప్తంగా అమలుచేసి అంటరానితనాన్ని ఎదుర్కొంటు , సమాజానికి సేవా చేస్తు అభివృద్ధికి నోచుకోక అవమానాలు భరిస్తున్న దోభీల కష్టాలను గుర్తించి వారిని ఎస్సీ జాబితాలో చేర్చాలని సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ఆనాటి ప్రధానమంత్రి ఇందిరమ్మ కలలను సాకారం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ సాయి మాట్లాడుతూ 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని మాట్లాడిన నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కలలను



సాకారం చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, పార్లమెంట్లో ఎంపీలు ఎస్సీ అంశంపై మాట్లాడటం జరిగింది కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని వాపోయారు. జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి కర్రొల్ల గంగారాం, ఎర్రొల్ల దుర్గయ్య,సంగనవల్ల పోచయ్య,గొలకుంటి జగన్,బాలింగన్ రాజమ్మ ,బి.రాంబాయి ,బి.గణేష్ ,బి.సాయమ్మ,పొట్టొల్ల నర్సమ్మ,మల్లని బాగ్య,పరమటి శ్రీను ,సాయనొల్ల అనిల్,ఎస్.సతీష్ ,వై. వంశీకృష్ణ ,డి.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం వేళ భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** భక్తులు నిమజ్జనం వేల పలు జాగ్రత్తలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనం పూర్తిచేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. పర్యావరణాన్ని రక్షించడం, భద్రతా చర్యలు, పండుగ వాతావరణాన్ని ఆస్వాదించడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలి. విగ్రహాలను సురక్షితమైన నిమజ్జన కేంద్రాలలో నిమజ్జనం చేయడం, విషపూరిత పదార్థాలు లేని మట్టి విగ్రహాలను ఉపయోగించడం, తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవడం భక్తుల బాధ్యత.



**ముఖ్యమైన జాగ్రత్తలు:**

- ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ప్లాస్టిక్ విషపూరిత పెయింట్లతో చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం మానుకోవాలి.
- వీలైనంత వరకు మట్టితో చేసిన, పర్యావరణ అనుకూలమైన విగ్రహాలను ఎంచుకోండి.
- నీటి వనరులలోకి విగ్రహాలు వెళ్లకుండా,నిర్దేశించిన నిమజ్జన కేంద్రాలను మాత్రమే ఉపయోగించాలి.
- గణపతి విగ్రహాలను తీసుకెళ్ళేటప్పుడు, భద్రతా సిబ్బందిని అనుసరించండి. విగ్రహాలను తీసుకెళ్లే వాహనాల వేగాన్ని నియంత్రించండి.
- మద్యం మత్తుతో వాహనాలు నడపవద్దని, అలాగే మద్యం సేవించిన వ్యక్తులు వాహనాలు నడపకుండా నిరోధించాలని సూచించారు.
- నిమజ్జన స్థలాల్లో గుంపులుగా ఏర్పడినా, ఒకరికొకరు తోసుకుంటూ వెళ్లకుండా జాగ్రత్తపడాలి. చిన్నపిల్లలను, వృద్ధులను సురక్షితంగా చూసుకోవాలి. పోలీసులు, అధికారులు ఏర్పాటు చేసిన భద్రతా సూచనలను పాటించాలి.
- ఏదైనా ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయండి.
- వినాయక నిమజ్జనం అనేది గణపతిని సాగనంపే ఒక సంతోషకరమైన ఘట్టం. డీజే పాటలు, మేళతాళాలు, డప్పులు, భక్తుల నినాదాలతో ఈ వేడుకను ఘనంగా నిర్వహించుకోవచ్చు.

**ఇది సమాజ స్ఫూర్తిని పెంపొందిస్తుంది.**


- నిమజ్జన వేళలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి పోలీసులు, అధికారులు ఏర్పాట్లు చేస్తారు, వారి సహాయాన్ని తీసుకోవాలి. డ్రోన్లు, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ జరుగుతుంది.

# వాసుదేవ్ కి నివాళులర్పించిన డివైఎఫ్ఐ నాయకులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గురిజా వాసుదేవ్ స్ఫూర్తితో విద్యార్థి యువజన సమస్యలపై పోరాటాలు డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామానికి చెందిన గురిజా వాసుదేవ్ చిన్నతనం నుండి సమాజ పట్ల అవగాహన కలిగి విద్యా రంగ సమస్యల పట్ల పోరాటాలు నిర్వహించేవారు అనంతరం ఉన్నత చదువులు కోసం హైదరాబాదు వెళ్లి అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించారు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ హైదరాబాద్ నగర కార్యదర్శిగా విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ప్రభుత్వం పై యువకులు, విద్యార్థులను చైతన్యం చేసి పోరాటం నడిపారు. ఆయన స్ఫూర్తితో విద్యా ఉపాధి సమస్యలపై పోరాటం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో



డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి కిరణ్ డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కోనేటి శివకుమార్ ప్రజా సంఘాల నాయకులు రూపాని ఇద్దయ, కోనేటి రాములు, లోడ విష్ణుమూర్తి, శిరస్సు హనుమయ్య, ఈరమళ్ళ సత్తయ్య, బొడ్డు నరసింహ, మామిడి గణేష్, రూపని యాదయ్య, నకిరేకంటి గణేష్, మామిళ్ల వెంకటయ్య,సూర్య, చందు, వంశీ, అక్షయ్,సాయిరాం తదితరులు పాల్గొన్నారు



## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా..

**గోవింద్ సుధాకర్ కు సన్మానం**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన కామర్స్ లెక్చరర్, రిటైర్డ్ ప్రిన్సిపల్ గోవిందు సుధాకర్ సార్ ను వై ఆర్ ఎం కళాశాల ప్రిన్సిపల్ సదానందం గౌడ్, సత్యం లు శుక్రవారం శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి పరమ పవిత్రమైనది. ఏ స్వార్థం లేకుండా ఏమీ ఆశించకుండా తనను మించిన వారు తన శిష్యులు కావాలనీ మనసారా దీవించే విశాల హృదయం గురువులది అన్నారు. చరిత్రలో బృహస్పతి, విశ్వామిత్రుడు, గౌతమ బుద్ధుడు, పరషురాముడు, ద్రోణాచార్యులు, రామకృష్ణ పరమాంస, మహాత్మా జ్యోతిరావు పూలే ప్రసిద్ధి చెందిన గురువులుగా కీర్తి కెక్కారని అన్నారు. అనంతరం సదానందం గౌడు మాట్లాడుతూ.. ప్రతి శిష్యుడు గురువు బోధనలతో జ్ఞానాన్ని సంపాదించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గురువును స్మరించుకోవడం, సన్మానించడం మన ధర్మం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యం, వంశీ కృష్ణ శర్మ, నిరంజన్ పాల్గొన్నారు.

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపూరం, సెప్టెంబర్ 05(క్రైమ్ మిర్రర్):** సంస్థాన్ నారాయణపూర%శీ% మండల ప్రజలకు సెప్టెంబర్ 07 ఆదివారం రోజు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపూర్ మండల ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడును ఉచిత వైద్య శిబిరం వేదిక నారాయణపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమయం ఉదయం 9 గంటల నుండి ప్రారంభమవుతుంది. 50 సంవత్సరాల వయసు పైబడిన వారు ఇట్టి అవకాశం సద్వినియోగపర్చుకోగలరు... ముఖ్య గమనిక -కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని సోమవారం రోజున అన్ని టెస్టులు చేసి హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారు.. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోగలరు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి అన్నారు



# హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో అన్నదానం

**పాల్గొన్న పరిగి డీఎస్పీ శ్రీనివాస్ , ఎస్ఐ మోహన్‌కృష్ణ**

**పరిగి (క్రైమ్ మిర్రర్):** పరిగి నియోజకవర్గ పరిధిలోని రూప్ ఖాన్ పేట్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాదం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఎస్ఐ మోహన్‌కృష్ణ విచ్చేయడం గ్రామ ప్రజలకు ఆనందాన్ని కలిగించింది. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు రూప్ ఖాన్ పేట్ గ్రామ యువత, హనుమాన్ యువసేన సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అధికారుల సమక్షంలో యువత సమన్వయంతో భక్తులకు, గ్రామస్తులకు అన్నప్రసాదం పంపిణీ జరగగా , ఈ వేడుకలో ఐక్యత, భక్తి ప్రతిఫలించాయి డీఎస్పీ శ్రీనివాస్ , ఎస్ఐ మోహన్‌కృష్ణ యువత సేవా భావాన్ని అభినందిస్తూఇలాంటి



కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దారితీస్తాయని అన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన హనుమాన్ యువసేన, రూప్ఖాన్ పేట్ గ్రామ యువత ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో...

**దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సంబంధించిన కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కన్నుల పండుగగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సంవత్సరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం, ప్రతి రోజూ పూజలు, సంస్కృతిక కార్యక్రమలు, ప్రతి రోజూ భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శిలు గుండ్ల రేవంత్ రేవంత్,



దాచేపల్లి నితిన్ కూమార్, కోశాధికారి లు పోల గిరిబాబు, ఆర్యవైశ్య మహాసభ సంఘం అనుబంధ సంఘాలు వాసవి క్లబ్, ఆవోప సంఘుల నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ లైన్ మార్పిడికి కృషి..

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** గ్రామంలో లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు నూతన విద్యుత్ లైన్ మార్పిడికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం మండల పరిధిలోని నిధులు గ్రామంలో పది లక్షల రూపాయలతో చేపట్టిన నూతన విద్యుత్ లైన్ పనులను మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు నా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి చేస్తున్నారన్నారు. పాత లైన్ విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త లైన్ విద్యుత్ తీగలను ఏర్పాటు చేసి గ్రామంలో లోవోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం. కాంగ్రెస్ నాయకులు దిద్దెల ముత్యాలు, మాజీ డిప్యూటీ సర్పంచ్



ఖాజా పాషా, దిద్దెల జంగయ్య, బడక మల్లయ్య, కొత్త శ్రీశైలం, జానకి రాములు,అజిత్ ఖాన్, ఖాజా బాషా,మునీర్,ఫెరోజ్, పాల యాదయ్య, రఫిక్,జిలాని, కాంట్రాక్టర్ ధనుష్. లైన్మెన్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినాయక భక్త బృందానికి టీ షర్టు అందజేసిన షాబుద్దీన్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామంలో భగత్ సింగ్ యూత్ వారికి వినాయక నిమజ్జనం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు మహమ్మద్ షాబుద్దీన్ టీ షర్ట్స్ అందజేశారు. ప్రతి ఒక్కరూ కులమతాలకు తావు లేకుండా భక్తి భావంతో పండుగలు జరుపుకోవాలని షాబూద్దీన్ సూచించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మర్ల రవీందర్, మర్ల రాజేందర్, కటికే రాజు, భగత్ సింగ్ యూత్ సభ్యులు సిద్దు, జయంత్, తదితరులు పాల్గొన్నారు.



# జిపిఓ పోస్టుల నియామకాన్ని రద్దు చేయాలి

- ప్రకటన విడుదల చేసి భర్తీ చేయాలి
- ఖమ్మం లో నిరుద్యోగుల నిరసనలు

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కాంగ్రెస్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన జిపిఓ పోస్టుల నియామకాన్ని ఖమ్మం జిల్లా నిరుద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది నిరుద్యోగులను మోసం చేయడమేనని ఆరోపిస్తూ ఖమ్మం జిల్లా గ్రంథాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి జిల్లా మంత్రులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 10,954 పోస్టులను నిరుద్యోగులతో భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మాట మార్చిందని ఇప్పటికే ఉద్యోగాలు ఉన్న వీఆర్ఏ వీఆర్వోలకు మళ్లీ నియామక పత్రాలు ఇవ్వడాన్ని నిరుద్యోగులు తప్పుపడుతున్నారు. ఉద్యోగులకే ఉద్యోగాలు ఇచ్చి తాము కొత్త ఉద్యోగాలు ఇచ్చినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామక పత్రాలు ఇచ్చి తామే ఉద్యోగాలు




ఇచ్చినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన ఖమ్మం జిల్లా నిరుద్యోగులు తక్షణమే 6000 జీపీఓ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులతోనే ఆ ఉద్యోగాలు భర్తీ చేయాలని నినాదాలు చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్నటువంటి ప్రభుత్వ ఉద్యోగాలను ఓ క్రమ పద్ధతిలో భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని కొండలరావు ఆధ్వర్యంలో కొనసాగించారు.

# అన్ని దానాల కన్నా మహాదానం రక్తదానం

- మిలాదున్నబి సందర్భంగా రక్తదాన కార్యక్రమం
- మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్

**కోదాడ,సెప్టెంబర్ 05 క్రైమ్ మిర్రర్:** కోదాడ :అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం,రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోనే ప్రతిభ బ్లూమ్ ఇన్నోవేటివ్ పాఠశాల ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ సరాయ్ మీర్ అలాం ఇమామ్ మహమ్మద్ ముక్తి అతహార్ మౌలానాలు పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం ప్రతి ఒక్కరు బాధ్యత అని అన్నారు. ఈ క్యాంపులో 55 బ్లడ్ బ్యాగులను సేకరించారని తెలిపారు. అనంతరం స్కూలు యాజమాన్యం ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. పిలవగానే క్యాంపుకు వచ్చిన సూర్యాపేట ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారికి, రక్త దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్







ఎండి షేర్ అలీ, జహీర్, సిరాజ్, అయూబ్ మౌలానా, ముజాహిద్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

# లడ్డును 18, 116/రూ పాడి దక్కించుకున్న

**కాసిని పాండు కోదాడ సెప్టెంబరు 05 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ : పట్టణం లో స్థానిక శ్రీ విజయ గణపతి గణపతి స్వామి వారి దేవాలయం లో జరిగిన గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ డి.ఎస్.పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి లడ్డు పాటలు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ పాటలో కాసిని పాండు దంపతులు 18వేల16 రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు అలాగే ఓరుగంటి పురుషోత్తం దంపతులు 17 వెల ఒక్క రూపాయికు వేలంపాటలో లడ్డూను దక్కించుకున్నారు అనంతరం విజయ గణపతి ఆలయంలో స్వామివారి సన్నిధికి మోసుకు వెళ్ళారు ఈ సందర్భంగా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఆ విజయ గణపతి స్వామి వారి దయతో కోదాడ నియోజకవర్గ ప్రజలందరూ అన్ని రంగాలలో విజయం సాధించి సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని స్వామి వారిని మొక్కుకున్నాని తెలిపారు.ఈ కార్యక్రమం లో వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు సలపాటి రామారావు ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి కృష్ణయ్య అంబటి శ్రీను సలపాటి శివకృష్ణ కందరబోయిన చిన్న యాదాద్రి ఉపేందర్ రాంబాబు ఓరుగంటి



రాము నవీన్ తదితరులు పాల్గొన్నారు అనంతరం భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను అందించారు

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరుపుకోవాలి

- మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** వినాయక నిమజ్జనం ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వెల్దాల్ గ్రామంలోని బీసీ కాలనీ లో, పలు గణేష్ మండపాలను సందర్శించి గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలోని మహా గణనాథుని నిమజ్జనంలోని పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. హనుమాన్ దేవాలయాల్లోని గణేష్ కి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా సంతోషముతో కలిసి మెలిసి జరుపుకునే పండుగ వినాయక నవరాత్రులు అని, అంతే సంతోషంతో ఐక్యంగా నిమజ్జనం కూడా జరుపుకోవాలని ఆ గణేశుని ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువ నేతను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోని విజయ్ గుప్తా, రాజు గుప్తా, సంపత్ కుమార్, సుల్తాన్, కుమార్, రాజు, సాయి, విష్ణు, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష 35 వేలతో గణనాథుని లడ్డును సొంతం చేసుకున్న ఏనుగుల అనిత అనిల్ కుమార్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ పరిధిలో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా వెంకట సాయి ఎన్ క్లేవ్ లో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక లడ్డూను వేలం పాటలో జిల్లెలగూడ మాజీ ఎంపిటీసీ ఏనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ లక్ష 35 రూపాయలతో సొంతం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, ఏనుగుల శివ కుమార్ యాదవ్, కాలని వాసులు పాల్గొన్నారు.






# మైనింగ్ దందాతో ఊటుపల్లి - పోతిరెడ్డిపల్లి రహదారి

**దెబ్బతిన్నదంటూ తాండవాసుల ఆవేదన**

**పరిగి (క్రైమ్ మిర్రర్):** పరిగి నియోజకవర్గ దోమ మండల పరిధిలోని ఊటుపల్లి తాండా నుండి పోతిరెడ్డిపల్లి తాండాకు వెళ్లే బీటీ రహదారి మైనింగ్ వ్యాపారుల విచ్చలవిడిగా జరుగుతున్న దందా కారణంగా తీవ్రంగా దెబ్బతింటోంది. ప్రభుత్వం ఒకేసారి వేసిన ఈ రహదారి ఇప్పుడు పూర్తిగా బ్రష్టుపడుతూ, వృద్ధులు వికలాంగులు పింఛన్ కోసం వెళ్ళే ఏకైక రహదారి తీవ్రమైన సమస్యగా మారింది. పోతిరెడ్డిపల్లి, ఊటుపల్లి తాండాల ప్రజలు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. వర్షాకాలంలో మైనింగ్ కొంతవరకు ఆగిపోతే, రహదారి సమస్య తగ్గే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. అయితే రాత్రివేళల్లో కూడా టిప్పర్లు నడుస్తున్నాయని స్థానికులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో గోర్ బంజారా హక్కుల సాధన సమితి సభ్యులు రహదారిని పరిశీలించి మాట్లాడుతూ.. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం దీని వెనుక రాజకీయ అండ ఉందన్న ఆరోపణలు ఉన్నాయి అది రుజువైతే రాబోయే స్థానిక ఎన్నికల్లో తాండా పొలిమేర కూడా తాకనివ్వము అని హెచ్చరించారు.

## కంఠ మహేశ్వర కమిటీ ఎన్నిక అధ్యక్షులు పాలకుర్ల యాదయ్య, కార్యదర్శి కొండ శ్రీకాంత్

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 05(క్రైమ్ మిర్రర్):**యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని కంఠమహేశ్వర దేవస్థానం నూతన కార్యవర్గాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడిగా పాలకుర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా కొండ శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా బద్దం బాలరాజు, చెదురుపల్లి రాజు, కోశాధికారిగా మొగుదల ప్రదీప్, సహయ కాదర్శిగా పల్లె ఆనంద్, పందుల కార్తీక్, సభ్యులుగా బొడిగే నరసింహ, సుర్వి వెంకటేష్ ,అంతటి స్వామి, బద్దం నరేష్, చెదురుపల్లి శ్యామ్,పెద్దగోని సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు





# మోదీజీ చిత్రపటానికి క్షీరాభిషేకం

- జీఎస్టీ సంస్కరణల వల్ల పేద ప్రజలకు ఊరట..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** వస్తుసేవల పన్నులో ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణల వల్ల దేశం అభివృద్ధి చెందుతుందని పేద మధ్య తరగతి కుటుంబాలకు నిత్యావసర వస్తువులు చౌకధరలకే దొరుకుతాయని దీంతో బోలెడన్ని ప్రయోజనాలు చేకూరుతాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అన్నారు. పెగడపెల్లి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జీఎస్టీ స్లాబ్ రేట్లను తగ్గించడం వల్ల రాష్ట్రాల ఆదాయం కోల్పోతామని కొన్ని రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయని వారికి పేద మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలతో అవసరం లేదన్నట్లు ప్రభుత్వాలకు ఆదాయమే ధ్యేయంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.జీఎస్టీ సవరణ వల్ల తెలంగాణ ప్రభుత్వం ఆరువేల కోట్లు నష్టపోతుందని ఇది సరైన పద్ధతి కాదని తెలంగాణ ప్రభుత్వ పెద్దలు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు.గతంలో పెట్రోల్ పై ముప్పది రెండు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా పన్ను రూపంలో వసూలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె అట్టి పన్నును రద్దు చేస్తామని చెప్పి ఇంతవరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం చేసిన సరళీకృత పన్ను విధానం ద్వారా దేశీయ ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుందని అమెరికా అగ్రరాజ్యం భారత్ పై పన్నుల రూపంలో ఎంత టారిఫ్ వేసిన భారతదేశానికి ఒరిగే నష్టం ఏమీ లేదని నరేంద్రమోడీ ప్రభుత్వం రుజువు చేస్తుందని అన్నారు.పండుగల వేల కేంద్ర ప్రభుత్వం భారతదేశంలోని రైతులకు,విద్యార్థులకు,మహిళలకు,పేద మధ్య తరగతి ప్రజలకు మోదీ పెద్ద గిఫ్ట్ ఇచ్చారని కొనియాడారు.ఒకే దేశం ఒకే ప్రజా,ఒకే దేశం ఒకే పన్ను,ఒకే దేశం ఒకే ఎలక్షన్,ఒకే దేశం ఒకే రేషన్,ఒకే దేశం ఒకే చట్టం లాంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచ దేశాలతో పోటీ పడి అగ్రరాజ్యాల సరసన భారతదేశాన్ని నిలబెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ హాయంలో భారతదేశాన్ని అమెరికా ముందు మోకరిల్లేలా చేసిందని కానీ నేడు నరేంద్రమోది నాయకత్వంలో అమెరికా కు వెన్నులో వణుకు పుట్టేలా చేస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి, ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య, ఉపాధ్యక్షులు వరద రాము, బిజెవైఎం మండల అధ్యక్షుడు జక్కుల హరీష్, నాయకులు తడగొండ శ్రీనివాస్, కడారి జనార్దన్, బల్కం కుమారస్వామి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# పాత అలాట్మెంట్ ప్రకారం ఆర్ ఆర్ ఆర్ నిర్మాణం చేపట్టాలి..

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు రైతుల వినతి పత్రం.**

**కేశంపేట, (క్రైమ్ మిర్రర్):** పాత అలాట్మెంట్ ప్రకారం ఆర్ ఆర్ ఆర్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి సన్న కారు రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు మండల పరిధిలోని నిర్దవెల్లి, తొమ్మిది రేకుల గ్రామాలకు చెందిన రైతులు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం వ్యవసాయ రంగం పైనే ఆధారపడి ఉన్న సన్నకారు అర ఎకరా, ఎకరా పొలం వున్న రైతుల పొలాలు నుంచి నూతనంగా ప్రకటించిన ఆర్ ఆర్ ఆర్ అలైన్మెంట్ లో పోతున్నాయని దీంతో తమ జీవనోపాధిని కోల్పోతున్నామని వాళ్ళు ఎమ్మెల్యేకు వివరించారు. గతంలో ఉన్నటువంటి అలాట్మెంట్ ప్రకారం రోడ్డు నిర్మించాలని ఇరు గ్రామాల ప్రజలు రైతులు ఎమ్మెల్యేను కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రైతుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో నాయకులు కరుణాకర్ రెడ్డి,భాస్కర్ గౌడ్, నరసింహారెడ్డి, వెంకట్ రెడ్డి, బడ్కమల్లయ్య, గుత్తి రంగయ్య. పోగుల భీమయ్య, శ్రీశైలం, రాజేందర్, దిద్దెల ముత్యాలు, గుత్తి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపూరం, సెప్టెంబర్ 05(క్రైమ్ మిర్రర్):** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్137 వ జన్మదినము ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ఈసీ విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కరాచారి, ఉపాధ్యాయ బృందం తో పాటు ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి పాఠశాలకు విచ్చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించినారు పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని మంచి విద్యను నేర్చుకొని దేశానికి పాఠశాలకు పేరు తేవాలని కోరారు తదనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానం తోపాటు పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముందుగుల బాలకృష్ణ,సతీష్, రాచకొండ రమేష్,ఏలే హనుమంతు,రిటైర్డ్ ఉపాధ్యాయులు బాలగోని యాదయ్య, చిలువేరు శంకర్, రత్తుపల్లి యాదయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

